మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 21 జూలై 2024


# నిండుకుండలా జూరాల

## - జలకళను సంతరించు కొన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఆల్మట్టి నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణమ్మ పరవాళ్ళు తొక్కుతూ వరద నీరు జూరాల ప్రాజెక్టుకు చేరింది.ఎగువ నుంచి 83,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందని బిజెపి అధికారులు తెలిపారు. దిగువకు 12 గేట్లు తెరిచి 47,424 క్యూసెక్కుల నీటిని దిగువన శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు దీనితో నెట్టెంపాడు పంపుల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు బీమా లిఫ్ట్ వన్ కు 1300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు బీమా లెఫ్ట్ 2 కు 750, ఎడమ కాలువకు 870, కుడికాలువకు 467, సమాంతర కాలువల ద్వారా 300, ఆవిరి రూపంలో 85, విద్యుత్ ఉపయోగానికి 34,733 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు నుంచి 86.679 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.798 టిఎంసీల నీరు నిల్వ ఉంది.

# పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు..

# షరతులేకుండ రుణమాఫీ చేయండి

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుద్దాం : ఎంపి డీకే అరుణ

## - రైతు భరోసా ఏమైంది ఇస్తారా ఎత్తేస్తారా అంటూ ఫైర్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** షరతు లేకుండా రుణమాఫీచేస్తామని చెప్పి షరతులు విధించడం ఏమిటని ఇప్పటివరకు రైతుభరోసా ఇవ్వలేదని పాలమూరు ఎంపీ డీకే అరుణ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు నారాయణపేట జిల్లా కేంద్రంలో లక్ష్మి గార్డెన్ హాల్లో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశానికి డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణ మాఫీ విషయంలో రాష్ట్రంలో మొదటి విడత లో లక్ష లోపు రుణాలు కేవలం 25 శాతం మంది రైతులకు వస్తే ఇంకా లక్షలోపు ఉన్న 75శాతం మంది రైతులకు మాఫీ రాలేదన్నారు ఇంకా నువ్వు రెండు లక్ష ల రుణమాఫీ చేస్తా అని మాయా మాటలు చెప్పి రైతులని ముంచాలని చూస్తే తప్పకుండా గుణ పాఠం చెప్తరన్నారు ప్రతి రైతుకు పట్టాదారు పాసు పుస్తకం ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు ఆ మాట కు కట్టుబడి ముందు పాస్ బుక్ ఆధారంగా అప్పు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలన్నారు రైతు భరోసా విషయంలో నేటికీ రెండు నెలలు గడుస్తున్నా రైతు భరోసా వేకపోవడం ఏమిటని రైతు భరోసా ఇస్తారా ? ఎత్తే స్తారా అంటూ ఫైర్ అయ్యారు ప్రభుత్వ వైఫల్యాలు ఎప్పటికప్పుడు ఎండగడచు ప్రజా పోరాటలకు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు చుచించారు అదేవిధంగా మహిళలకు 2500 ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు అన్నారు మూడోసారి మోడీ గెలుపులో మహబూబ్‌నగర్ స్థానం నుండి ఎంపిగా గెలుపొందడం శుభపరిణామని పేట నియోజకవర్గ నుంచి తనకు 20వేల మెజార్టీ ఇచ్చిన నారాయణపేట ప్రజలకు ఎల్లపుడూ రుణపడి ఉంటాన్నారు అదే స్పూర్తితో స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుద్దాం అన్నారు క్షేత్రస్థాయిలో పార్టి బలపరుచుకున్నప్పుడే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు భవిష్యత్తు బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో నాగురావ్ నామాజీ సత్య యాదవ్ సత్య రఘుపల్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల అభివృద్ధికి

# ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తా

## తాను విద్యను అభ్యసించిన పాఠశాలకు 5 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి







**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని, తనతో పాటు తన సహచర పూర్వ విద్యార్థులు సైతం పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖిల్లా ఘనపురం మండలం బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అదనపు గదుల కొరత ఉందని, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తన వంతుగా పాఠశాల సమస్యల పరిష్కారం కోసం ఐదు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి ఆగస్టు 15 నాటికి వినియోగంలోకి తీసుకురావాలని గుత్తేదారును ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి సొంతంగా ల్యాబ్ ను ఏర్పాటు చేసిన ఉపాధ్యాయురాలిని ఆయన అభినందించారు.

# విద్యార్థులపై ఉపాధ్యాయులు

# శ్రద్ధ వహించి పాఠంశాలు బోధించాలి

## - 10వ తరగతి విద్యార్థులకు అక్షర జ్ఞానం నేర్పలేదని హెచ్‌ఎంపై ఆగ్రహం

## - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నా ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ వహించి పాఠంశాలు బోధించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని తెలిపారు. శనివారం మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు లేక వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వైద్యులు ఎవరికి వైద్యం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఆశ్చర్యపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వైద్య సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి శుభ్రంగా లేకపోవడంతో అక్కడున్న సిబ్బంది పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి జిల్లా పరిషత్ హై స్కూల్ కి చేరుకొని అక్కడున్న విద్యార్థులతో వారు చదువుతున్న పుస్తకాలు చదవండి అని కలెక్టర్ ప్రశ్నిస్తే విద్యార్థులకు అక్షరాలు కూడా గుర్తుపట్టని పరిస్థితిలో ఉండి పుస్తకంలో ఉన్న పాఠంశాలు చదవలేకపోయారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులు కూడా జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పకపోవడంతో, పాఠ్యాంశాల్లో ఉన్న విద్యాభ్యాసం చదవకపోవడంతో ఉపాధ్యాయులు ఏమి నేర్పుతున్నారని హెచ్ఎం వెంకట్ జీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రోజు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఏమి నేర్పుతున్నారని ఆమె ప్రశ్నించారు. విద్యార్థులకు అక్షర జ్ఞానం అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని ఆమె తెలిపారు . అదేవిధంగా పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భరత్ గౌడ్, ఎంపీడీవో కాళప్ప, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దు

## - ప్రభుత్వ ఆసుపత్రి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలన

## - అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణులకు అందిస్తున్న వైద్యంపై నిర్లక్ష్యం వద్దని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవఖానాను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బాధతో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాహుల్‌కు ఆదేశించారు.ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆసుపత్రిలోపల ప్రతి వార్డును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు .ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రి పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించాలని వైద్యాధికారి నీ ఆదేశించారు.ఎవరైనా మద్యం సేవించి ఆసుపత్రిలో సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వైద్యాధికారికి సూచించారు. అంతకుముందు పెద్ద వడ్డెమాన్ లోని జిల్లా పరిషత్, మండల ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు .అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఏపిఎం విష్ణు చారి, ఎంపీ ఓ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
21 జూలై 2024

## చెరువుగా మారిన పాఠశాల






**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మునిసిపాలిటీ కేంద్రంలో ఎక్లాస్ పురం రోడ్డు ప్రభుత్వ జడ్పీ హెచ్ ఎస్ బాలుడు ఉన్నత పాఠశాలలో వర్షకాలం వస్తే చల్ ఆ పాఠశాలలో పాఠశాల అవరణంలో వర్షపు నీటితో నిండపోయింది, ఇలా ఉంటే పాఠశాల కు వచ్చే విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బందిగా ఎదుర్కొంటున్నారు, అలాగే వర్షపు నీరు కొన్ని రోజులుగా నిల్వ ఉండడంతో దోమల సమస్య ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఆరోగ్య సమస్యలను వస్తున్న ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తున్న డిస్టిక్ డిఈఓ మరియు ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా డీఈవో మరియు కలెక్టర్ గార్లు విద్యార్థుల పట్ల జాలి దయ ఉంచి ఇట్టి సమస్యను తొందరగా పరిష్కరించగలరని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అని దేవరకద్ర నియోజకవర్గము ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్మపూర్ గ్రామానికి చెందిన సుదర్శన్ శెట్టికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కు వెన్ను దన్నుగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ నిరుపేదలకు అండగా ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ గూడూర్ శేఖర్. జయరాజ్ .తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిది లోని జగత్ పల్లి గ్రామ సీనియర్ నాయకులు చెవ్వ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో పెద్దమందడి ఎంపీడీవో కార్యాలయంలో జగత్ పల్లి గ్రామానికి చెందిన ముష్టి కృష్ణమ్మకు రూ. 60వేలు , గుమ్మడం మన్నెమ్మ రూ.6వేలు, ఆకుల మన్నెమ్మ రూ.6వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పంపిణీ చేశారు. కానాయిపల్లివెంకటయ్య కూతురుకి కళ్యాణలక్ష్మి చెక్కు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇల్లు కూలిపోయిన వారికి చేయుత ఎస్పీ జానకి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్.** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని మహబాబ్నగర్ మహమ్మదాబాద్ మండలం నంచర్ల గ్రామాల్లో ఇండ్లు కూలిపోయిన వారికి ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సురక్షిత ప్రాంతాలకు శనివారం తరలించారు. ఎస్పీ జానకి తన సొంత డబ్బులతో నిత్యవసర వస్తువులు, దుప్పట్లు ఎస్పీ చేతుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మరియు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ.చెన్నమ్మ. గ్రామ పెద్దలు ఉన్నారు.

## ప్రారంభించి ఏడాది కాలేదు... తడిసి ముద్దవుతున్న జిల్లా సీడీపీఓ కార్యాలయం






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ హై స్కూల్ ముందు కొత్తగా నిర్మించిన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయం కొత్తగా ప్రారంభించి ఏడాది కూడా కాకముందే తేలిక పాటి వర్షానికి వర్షపు నీళ్లు పై కప్పు నుండి నేరుగా కార్యాలయం లో ధారగా కురుస్తూ కార్యాలయం తడిసిముద్దవుతుంది . లక్షల బడ్జెట్ వెచ్చించి కట్టిన కొత్త బిల్డింగ్ ఇలా వర్షపు నీరు కురవడం అధికారుల అవినీతికి పాల్పడి నాసిరకంగా పనులు చేయడం వాటిని సమర్థించడం వల్లే ఇట్టి స్థితిలో నెలకుంటుందాని అధికారుల అవినీతికి నిదర్శనంగా చెప్పుకోవచ్చని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత జిల్లా సంక్షేమ శాఖ అధికారి హయంలో భవనం నిర్మించినట్లు తెలుస్తోంది. దాదాపు 20 లక్షల పైన వెచ్చించి నాసిరకంగా పనులు జరించినట్లు. ఆల్రెడీ ఉన్న బిల్డింగ్ సగం వరకు కూల్చి రిపేర్లు చేయించి కొత్తగా నిర్మించినట్లు సమాచారం. ఉన్నత అధికారులతో విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ప్రస్తుతం వర్షానికి కార్యాలయం లోపల ఉన్న కంప్యూటర్ లు కుర్చీలు టేబుళ్ళు ఫైల్స్ తడిపోతున్నాయని, వర్షం పడుతున్న చోటు దగ్గర బాకెట్లు టబ్బులు ఉంచుతున్నమని ఆఫీస్ లోకి రావడం పోవడం చాలా ఇబ్బందులు ఏదురుకుంటున్నట్లు అధికారులు అంటున్నారు. కాంట్రాక్టర్ కు సమాచారం అందించిన స్పంచడం లేదని తెలియజేశారు.ఇలాగే కొనసాగితే వర్షానికి బిల్డింగ్ గోడలు తడిసి పోయి పూర్తిగా భవనం, ఫ్యాన్ లు సీసీ కెమెరాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు

# 2 రోజులలో ఉపాధ్యాయులను నియమిస్తాం

### - స్కూల్ కు తప్పనిసరిగా రావాలి విద్యార్థులకు సూచన - జిల్లా విద్యాధికారి రవీందర్



**చిన్నచింతకుంట, మేజర్న్యూస్:** మండలంలోని ఉంద్యాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఇప్పటివరకు టీచర్లు రాకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధన సాగక పాఠశాలకు విద్యార్థులు రాకుండా వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు పాఠశాలలో పంతులు లేక విద్యార్థుల దుస్థితిని శీర్షికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో శనివారం జిల్లా విద్యాధికారి రవీందర్ ఉంద్యాల లోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు.విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.రెండు రోజులలో పాఠశాలకు టీచర్లను పంపిస్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై చక్కగా చదువుకోవాలన్నారు.పాఠశాలకు టీచర్లను పంపించి విద్యాబోధన అందించి సకాలంలో సిలబస్ పూర్తిచేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో డిఇఓ పరిశీలించారు. నిధులు ఉన్న పాఠశాల భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంపై వివరణ ఇవ్వాలని గ్రామస్తులు పట్టుబట్టడంతో త్వరలోనే పూర్తి వివరాలు తెలుసుకొని పనులు జరిగేలా చూస్తానని గ్రామస్తులకు తెలిపారు.పలుమార్లు పాఠశాల నిర్మాణ దుస్థితిని మీకు తెలిపిన స్పందించకపోవడం పై డిఇఓ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు.నెల రోజులుగా ఉపాధ్యాయుల బదిలీలు ఉండడంతో కొంత ఆలస్యమైంది.త్వరలోనే ఈ పాఠశాల భవన నిర్మాణం పై దృష్టి సారిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.పెద్ద వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమై సకాలంలో విధులకు హాజరుకావాలని లేనిచో చర్యలు తప్పవని డిఇఓ హెచ్చరించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సకాలంలో సిలబస్ ను పూర్తి చేసేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు.ఎఫ్.ఏ1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.డీఈఓ వెంట ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ ,ఆయా పాఠశాల జిహెచ్ఎంలు, సీఆర్పీలు ఉన్నారు.

## ముసురు వర్షాలకు కూలిన ఇండ్లను పరిశీలన తహసిల్దార్ కేసి ప్రమీల



**చారకొండ, మేజర్న్యూస్ :** మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా వుండాలని తహసీల్దార్ కేసి ప్రమీల అన్నారు. మండల కేంద్రంలో ముసురు వర్షాలకు కూలిన మట్టి మిద్దెల ఇండ్లను శనివారం తహసీల్దార్ కేసి ప్రమీల పరిశీలించారు. తహసిల్దార్ కేసి ప్రమీల మాట్లాడుతూ మండలంలో శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో వుండకూడదని వారు ప్రత్యమ్యాయం కల్పిస్తామని అన్నారు. మండల కేంద్రంలో మారుపాకుల సుగుణమ్మ, చింతపల్లి లక్ష్మమ్మ, మొగిళ్ల సరోజనలకు చెందిన మట్టిమిద్దె ఇండ్లు ముసురు. వర్షాలకు పైకప్పు కూలి పోవడంతో వాటిని పరిశీలించడం జరిగిందని అన్నారు. కూలిన ఇళ్ల వివరాలను జిల్లా ఉన్నాతాధికారులకు పంపిస్తామని అన్నారు. ముసురు వర్గాలకు కూలిన ఇండ్ల యజమానులకు ఇళ్లల్లో వుండకూడదని నోటీసులు ఇచ్చామని పంచాయతీ కార్యదర్శి గణేష్ అన్నారు. ముసురు వర్షాలకు విద్యుత్ స్తంబాల వద్దకు గాని శిథిలావస్థలో ఉన్న ఇళ్ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్రాంగౌడ్, పంచాయతీ సిబ్బంది సురేష్ బాబు, చిట్టెమ్మ పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం : నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్

**బిజినపల్లి మేజర్ న్యూస్:** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశముకొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం,ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చునని, 2024 సెప్టెంబర్ నెల 16వ తేదీ చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు,ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రవేశ పరీక్ష జనవరి 18, 2025 న ఉమ్మడి జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాల లో నిర్వహిస్తామన్నారు. అన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు www.Navodaya.gov.in చూడాలన్నారు. మెరిట్ కే ప్రాధాన్యం: నవోదయలో ప్రవేశానికి ప్రతిభ గల విద్యార్థుల మెరిట్ తుది ప్రామాణికమని ప్రిన్సిపాల్ అన్నారు. కొన్ని ప్రాంతాలలో కొంతమంది అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి డబ్బు ఇస్తే సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకుంటున్నారని, ఇది పూర్తిగా అవాస్తవమని ఎట్టి పరిస్థితుల్లోనూ నవోదయలో ప్రవేశాలు డబ్బు లేదా సిఫారసులతో సాధ్యం కాదని, పూర్తిగా అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి %జదీూజు% ద్వారా ఎంపిక చేయబడతారు అని అన్నారు.ఎవరైనా ఇలా మభ్యపెట్టి, మోసం చేస్తే వారి వివరాలతో ఫిర్యాదు చేయవలెనని ఆయన కోరారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం



**పదర, మేజర్ న్యూస్,** పదర మండల పరిధిలోని వంకేశ్వరం గ్రామంలో శనివారం నాడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాల పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు, రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని అంగన్వాడి కేంద్రాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, సంబంధించిన తెలుగు ఇంగ్లీష్ నేర్పించడం జరుగుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, వెంకటమ్మ, బాలకృష్ణ, అంగన్వాడి టీచర్లు , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జడ్చర్ల మున్సిపాలిటీ ఎ రి ది, ల ో ని సంజీవయ్య కాలనీ 14వ వార్డులో



శనివారం తెల్లవారు జామున కోట్ల మంజుల అనే మహిళా కు చెందిన ఇల్లు కూలిపోయింది. దింతో కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితురాలి ఇంటిని పరిశీలించి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి సమాచారం అందించారు. తక్షణమే ఎమ్మెల్యే స్పందించి కోట్ల మంజులకు పునరావాసం కోసం అత్యవసరంగా రూ. 10.000 హార్థిక సహాయం పంపించారు. ఆ నగదును స్థానిక నాయకులు బాధితురాలు మంజులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర ఆనంద్, లక్ష్మమ్మ, స్వప్న, నర్సిములు, శాంత్తయ్య, శ్రీనివాస్, రాజు, రాఘవేందర్, మల్లిఖార్జున్, రమేష్, కాలనీ వాసులు రవి, జంగమ్మ, శివానంద్, నాగరాజు, రమేష్, కృష్ణమోహన్ ఉన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలి

### - బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు యాదగిరి

**వెల్దండ. మేజర్న్యూస్** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి అన్నారు శని వారం మండల కేంద్రం



లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈనెల 18న. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. చేపట్టిన ఉంటే మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ పథకం అర్హులైన రైతుల అకౌంట్లు డబ్బులు పడలేదని. కేవలం కొంతమంది రైతులకు మాత్రమే మాఫీ అయినట్లుగా బ్యాంక్ అధికారులు చెప్తున్నారని. మిగతా రైతులు వ్యవసాయ శాఖ. బ్యాంకు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని. నేను పక్షంలో టిఆర్ఎస్ యువజన మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకులు సభ్యులు శేఖర్. అశోక్. ఏకుల శ్రీను. గణేష్. శ్రీను. రవి .మహేష్. అమురు. పాల్గొన్నారు

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన యం. ఫిరంగి

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సాధారణ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. ఫిరంగి శనివారం కలెక్టరేట్ లోని తమ కార్యాలయంలో డిటిడబ్ల్యూఓ గా



నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న యం ఫిరంగి సాధారణ బదిలీల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఏటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి డిటిడబ్ల్యూఓ గాఅదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కమలాకర్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు.

## రైతులు భీమా దరఖాస్తులకు ఏఈఓలను సంప్రదించండి : వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్



**నవాబ్పేట మేజర్న్యూస్ :** రైతులుతమభీమా కోసం ఏఈఓలను సంప్రదించాలి అని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ సూచించారు.మండల పరిధిలోనివివిధ గ్రామాలలో నూతనంగా భూమిని కొనుగోలు చేసి,విరాసత్ లాంటి పట్టాలను పొందిన రైతులు 18-59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు భీమా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.గతంలో భీమా కోసం దరఖాస్తు చేసిన వారు ఏం వద్దని కొత్తవారు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు.ధీంతో పాటు నామినీ, పేరు తదితర పేర్లలో తప్పు ఒప్పు లు కూడా సరిచేసే అవకాశం కల్పించడం జరుగుతుంది అని అన్నారు.ఈ అవకాశం ఆగష్టు 4వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు.

## నిండుకుండలా కృష్ణమ్మ

**ఎర్రవల్లి మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి దగ్గర శనివారం జూరాల డ్యామ్ నుండి శ్రీశైలం వైపు 56.171 క్యూసెక్కుల నీరు వదలడంతో బీచుపల్లి దగ్గర నిండుకుండల కృష్ణమ్మ ప్రవహిస్తుంది గుడికి వచ్చిన భక్తులు వారి చరవానిలో చిత్రాలు దింపుకుంటూ కేరింతల కొడుతూ సంబరాలు చేసుకున్నారు అయితే నీళ్లు ఎక్కువగా ప్రవహిస్తున్నాడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో పోలీస్ సిబ్బంది ని నియమించాలని పలువురు కోరుతున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వదిలిపెట్టం

### - మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణరాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

### - ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలి

### - బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణగార్డెన్స్లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ, వ్యవసాయ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్యహాజరైన బిజెపి కిసాన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను కెసిఆర్ పదేళ్లలో అప్పుల ఊబిలోకి నెట్టివేస్తే వంద రోజులలో ఆరు గ్యారంటీల మాటున 420 హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంలో ఉన్న ఉత్సాహం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై లేదని , ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం పక్కదారి పట్టించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి రుణమాఫీ చేశానని కాంగ్రెస్ గొప్పలు చెబుతుందని రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని పట్టాదారు రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని,రైతు కూలీలకు 12,500 ఆర్థిక తోడ్పాడు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల విద్య భరోసా కార్డు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, ప్రతి నిరుద్యోగికి 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎండమావిగా మారాయని ఏడు నెలలైనా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని రేషన్ కార్డు లేకపోవడం వల్ల గ్యాస్ కనెక్షన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన ఉచిత రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఆందోళనలో ఉన్నారని జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారుల డీడీలను తిరిగి ఇవ్వాలని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీకి 3,500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటికి పునాదివేయలేదని లబ్ధిదారుల ఎంపిపై దృష్టి లేదని జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు ప్రకటించి ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి ,అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి ,మున్నూరు రవీందర్, బి శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్, ఏ.రామన్ గౌడ్ ,కె.మాధవరెడ్డి ,గౌని హేమారెడ్డి ,ఏ సీతారాములు, బందారు కుమారస్వామి ,ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, బాశెట్టి శీను, ధారా సింగ్, శ్రీనివాస్ గౌడ్, ముప్పూరి చెన్నయ్య , బోయల రాము ,పెద్దిరాజు, శ్రీనివాస్ రెడ్డి ,మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రవి నాయక్ ,ఎండి ఖలీల్ పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి చేయూత నివ్వాలి

### - ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్కు వినతి - నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు



**లింగాల, మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వపరంగా చేయూత అందించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు కోరారు. శనివారం హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ గిరిజన భవన్లో షెడ్యూల్ ట్రైబల్ కో-ఆపరేటివ్ ఫైనాన్షియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ కలిసి సన్మానించిన అనంతరం గిరిజనుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనకపాటు తనానికి గురైన గిరిజనులకు లబ్ది చేకూర్చే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు. కులవృత్తులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనుల అభివృద్ధికి, అభ్యున్నతికి దోహదపడే విధంగా నేషనల్ ట్రైబల్ వెల్ఫేర్ ఫెడరేషన్ పనిచేస్తున్నదని ఆయన దృష్టి కి తెచ్చారు. గిరిజనుల అభివృద్ధి కోసం అనేక పథకాలు ఉన్న అవి క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని వాపోయారు. గిరిజనులలో చైతన్యం తీసుకురావడానికి గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నట్టు వెల్లడించారు. నిరక్షరాస్యత వల్లనే గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని వాపోయారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా చైతన్యం కావాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న వనరులను సద్వినియోగ పరచుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో గిరిజనులకు ఉపాధి కల్పనలో భాగంగా కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. వృత్తి నైపుణ్యాన్ని సాధించే విధంగా గిరిజనులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గిరిజనుల స్థితిగతులను గుర్తించి సంక్షేమానికి ప్రత్యేక చర్య తీసుకోవాలని కోరారు. గిరిజనులు తమ హక్కుల పరిరక్షణ కపాడుకుంటు గిరిజనులంతా ఏకతాటిపై నిలబడినప్పుడే సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పలువురు పంచాయతీ కార్యదర్శులు

**బాలానగర్ మేజర్ న్యూస్ :** గత కొన్ని సంవత్సరాలుగా బాలానగర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళ్లారని ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ బాలానగర్ మండలంలో మొత్తం 15 మందికి బదిలీ అయయ్యారని వారిలో 8 మంది ఇతర మండలాలకు వెళ్ళగా ఏడు గురు బాలానగర్ మండలంలోనే ఇతర గ్రామాలకు బదిలీ అయ్యారని తెలిపారు అలాగే వివిధ గ్రామాలలో విధులు నిర్వహించిన పలువురు పంచాయతీ కార్యదర్శులు వేరే మండలాలకు బదిలీపై వెళ్లిన వారి స్థానంలో కొత్త పంచాయతీ కార్యదర్శులు వస్తున్నారని ఆమె తెలిపారు బదిలీ అయిన వారిలో బాసు నాయక్ ఇద్గాన్ పల్లి గ్రామపంచాయతీ రాజాపూర్ మండలం, ముదిరెడ్డిపల్లి రాజాపూర్ మండలం, ఖానాపూర్ గ్రామం రాజాపూర్ మండలం జ్యోతి అల్వాల్ పల్లి జడ్చర్ల మండలం , శ్రీనివాస్ వేపూర్ హన్వాడ మండలం అంజనేయులు వాడియాల మిడ్జిల్ మండలం రాఘవేంద్ర కాకర్జాల నవాబ్ పేట్ మండలాలకు బదిలీపై వెళ్లారని ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు ,

## చిన్న తాండ్రపాడు గ్రామంలో టీచర్ల కొరత తీర్చాలి : పిడిఎస్యూ విద్యార్థి సంఘం



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు పాఠశాలల్లో టీచర్ల కొరత తీర్చాలని పిడిఎస్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ మండలంలోని చిన్నతండ్రపాడు గ్రామంలో దాదాపుగా 150 మంది ఉన్నటువంటి విద్యార్థిలకు కేవలం ఇద్దరు టీచర్లే ఉండడం దౌర్భాగ్యం పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులకు విద్య ముందుకు సాగేదేలాగా అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలో ఆయా పాఠశాలలో కనీస వసతులు సైతం కరువైనప్పటికీ పట్టించుకునే వారుకరువయ్యారని వారు మండిపడ్డారు రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారి ప్రభుత్వ విద్యను బలపేతం చేయలేక విద్యాధికారులు చోద్యం చూస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలపై అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువాయ్యాయి ఉచిత విద్య అంటూనే అరకోర సౌకర్యాలు పాఠ్య పుస్తకాలు కూడా అరకోరగా అందాయి ఉపాధ్యాయ లేక విద్యార్థులు చదువులు ఆగమ్య గోచరంగా మారాయి ఉపాధ్యాయుల సర్దుబాటులో కాకుండా రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు బోధన అందించాలనిఅధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు రాజు మురళీ అలాగే గ్రామస్తులు విజయ్ సూర్య విజయ్, సూర్య ,మోష,పవన్ ,నర్సింహులు ప్రవీణ్,రవి ,రాజశేఖర్ ,ప్రవీణ్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యత
## - ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి



**బాలానగర్, మేజర్‌న్యూస్:** మండలలోని వివిధ గ్రామాల కు చెందిన ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవచ్చని పారిశుద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని ఇప్పటికే అన్ని గ్రామాలలో శానిటేషన్‌కు సంబంధించిన వస్తువులను అందుబాటు లో ఉంచామని ఇన్చార్జి ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉందని, ప్రజలందరూ వ్యక్తిగత పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య సమస్యల పరిష్కారానికి పారిశుధ్య సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో శనివారం మసిగుండ్లపల్లి వేముల గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ అంగన్వాడీలో ఒత్తిడి లేకుండా ఆటపాటలతో కిశోర బాలలకు విద్యాబోధన ఉంటుందని పౌష్టికాహారం అందిస్తున్నామని 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్వాడీలో చేర్చాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాణి లావణ్య జయంతి ఆయాలు శంకరమ్మ సుల్తానా బేగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకిచ్చిన హామీలు అమలు చేయాలి
## - బీజేవైఎం జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు పిట్టల నరేష్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు పిట్టల నరేష్ డిమాండ్ చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న నిరుద్యోగుల ధర్నాకు జడ్చర్ల బీజేవైఎం నాయకులు మద్దతు తెలుపుతూ శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న "నిరుద్యోగ మహాధర్నా"లో తెలంగాణ యువతరం భారీ ఎత్తున పాల్గొని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగొచ్చేలా నిరసన తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తరలివెళ్లిన వారిలో వరుణ్, ఆనంద్ యాదవ్, గణపతి గుప్త, అజయ్ , రాకేష్ ,చెన్నయ్య , యశ్వంత్, నిఖిల్ , విజయ్ తదితరులు ఉన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## - జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య
## - కూలిన ఇంటి వద్ద సహాయక చర్యలు





**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో పాత ఇండ్లలో ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సొంటె రాజయ్య హెచ్చరించారు. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల శనివారం తెల్లవారుజామున 14వ వార్డు సంజీవయ్య నగర్ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఓ ఇల్లు కూలిపోయింది. సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ రాజయ్య సంఘటన స్థలానికి చేరుకున్నారు . వెంటనే సిబ్బందిని పిలిచి సహాయక చర్యలు చేపట్టారు. డ్రైనేజీలను శుభ్రం చేయించారు. శిథిలావస్థలో వున్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు ప్రత్యామ్నాయ కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కమిషనర్ వెంట స్థానిక నాయకులు కోనేటి నరసింహులు, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

## స్కూలు దారి ఇలా.. చదువు సాగేది ఎలా..? : సిపిఎం జిల్లా నాయకులు ఈదన్న



**అలంపూర్ మేజర్ న్యూస్:** స్కూలు దారి ఇలా చదువు సాగేది ఎలా అని సిపిఎం జిల్లా నాయకులు ఈదన్న అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామ మండల ప్రజా పరిషత్ స్కూల్ గ్రౌండ్ నందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి శనివారం నిరసన వ్యక్తం తెలియజేశారు. ఈ సందర్భంగా ఈదన్న మాట్లాడుతూ స్కూలుకు వెళ్లే దారిని బాగు చేయాలని వర్షపు నీటితో స్కూల్ గ్రౌండ్ మొత్తం నిండిపోయిందని ఎక్కడ కాలు పెట్టేందుకు వీలు లేదని రోజుల తరబడి విద్యార్థులు బురదలో బడికి వచ్చేందుకు భయపడుతున్నారని ఎక్కడ కాలు పెట్టిన కింద పడి గాయాల పాలవుతున్నారని అనేకసార్లు విద్యాశాఖ అధికారులకు విన్నవించిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదని తెలిపారు .ఇప్పటికైనా అధికారులు స్పందించి స్కూల్ గ్రౌండ్ మొత్తాన్ని బాగు చేయకపోతే విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా చేసేందుకు కూడా వెనకాడ బోమని , గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పై స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు కిరణ్ కుమార్ %జీ%.రామకృష్ణ పి మౌలాలి బి ఆంజనేయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతన, యజ్ఞయాగాధులతో సకల జీవకోటి సుభిక్షం : మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలని దగ్గర శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళా శాసనములతో నిర్వహిస్తున్న ఆయుత చండీ అతిరుద్ర యాగంలో శనివారం సుదర్శన చండీ హెూమం లో మాజీ శాసన సభ్యులు శ్రీ మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా యాగశాలకు విచ్చేసిన మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో కమిటీ సభ్యులుస్వాగతం పలికారు కమిటీ సభ్యులు, అనంతరం యాగశాలలో హెూమం నిర్వహించి శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి ఆశీస్సులు తీసుకున్న మర్రి జనార్ధన్ రెడ్డి దంపతులు,ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఆధ్యాత్మిక చింతనతో యజ్ఞయాగాధులు చేయడంతో సకల జీవకోటి సుభిక్షంగా ఉంటుంది మాజీ ఎమ్మెల్యే అన్నారు

## విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల కృషి అవసరం : గెజిటెడ్ హెడ్మాస్టారు బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్‌న్యూస్:** పిల్లల ఉన్నతికి గురువులతోపాటు తల్లిదండ్రుల కృషి అవసరమని అన్నారు. లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశానికి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల జరిగే పిటిఎం సమావేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరవుతూ తమ పిల్లల ప్రగతిని నిరంతరం తెలుసు కుంటూ ఉపాధ్యాయులకు సహకారం అందించినట్లయితే మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు పునాది వేసిన వారవు తారని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతులను సద్వినియోగ పరుచుకుంటూ ప్రభుత్వ బడులు బలోపేతం కావడానికి దోహదపడాలని కోరారు. మెరుగైన ఫలితాల కోసం విద్యార్థుల గుణాత్మక విద్య బోధనతోపాటు విద్యా ప్రమాణాలు పెంచేందుకు, నాణ్యమైన విద్యాబోధన కోసం ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. చిన్నతనం నుంచే పిల్లలు చక్కని క్రమశిక్షణ అలవర్చుకుని చదువులో రాణించే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పోల మంగమ్మ, వార్డెన్లు, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానానికి ఎదగాలి - సీనియర్ సివిల్ జడ్జి సబిత



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా వారి కష్టాన్ని గుర్తించి, వారి ఇష్టానికి అనుగుణంగా ఉన్నతస్థాయి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానానికి ఎదగాలని నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబిత కోరారు. తాడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విజయం సాధించాలనే పట్టుదల పెట్టుకుంటే, చదువుపై శ్రద్ధతో నిరంతరం సాధన తో కూడిన చదువు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వత్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసులు గుప్తా, మధు, భవాని బాయి, పవన్, శివరాం ఆర్య, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని అంగన్ వాడికి పంపండి - మాజీ సర్పంచ్ రాములు నాయక్





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ఐదేళ్లలోపు చిన్నపిల్లల్ని అంగన్వాడికి పంపించాలని మాజీ సర్పంచ్ రాములు నాయక్ కోరారు. జడ్చర్ల మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమాల్ని చేపట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్ వాడి కేంద్రాల వల్ల, ప్రభుత్వ బడుల ద్వారా లాభాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యాదమ్మ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణి, అంగన్ వాడి ఆయా జ్యోతి, స్థానికులు రమేష్, జగన్, రాజు పాల్గొన్నారు. కోడ్గల్ పరిధిలో..కోడ్గల్, గైరాన్ గడ్డ తండాలో అమ్మ మాట అంగన్వాడి మాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రుల మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోహిణి, మాధవి, అంగన్వాడి సూపర్వైజర్ అరుణ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ జయమ్మ, కృష్ణమ్మ, మేఘమాల, భాగ్య, సునీత, సరస్వతి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి సెంటర్లో సామూహిక అక్షరాభ్యాసం



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ 1 లో అమ్మ మాట అంగన్వాడి బాటకార్యక్రమంలోభాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో అక్షర అభ్యాసం అనంతరం గ్రామంలో రెండున్నర సంవత్సరాలు పైబడి ఐదు సంవత్స రాల లోపు ఉన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి అంగన్వాడి కేంద్రాన్ని బలోపేతం చేయాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారంఅందిస్తామని తెలిపారుఅంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఆటపాటలతో ఆరోగ్యవంతంగా ఉత్సాహంగా ఉంటారు.మహిళా సంఘాల సభ్యులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ హరిజన్ చెర్రీ ప్రధానోపాధ్యాయురాలు జోష్ణ అంగన్వాడీ టీచర్స్ వీరమ్మ రజియా వజ్రమ్మ జయమ్మ పాల్గొన్నారు.

## నేడు అమృతసాయి మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవలు

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో బంగారు బాలప్ప హిల్స్ శ్రీనివాస కాలనీ లోఉన్న అమృతసాయి బాబా మందిరం లో నేడు గురు పౌర్ణమి సందర్భంగా (వ్యాస పౌర్ణమి) మహోత్సవలు అత్యంత వైభవంగా జరగనున్నాయి ఉదయం కాకడ హారతి గణపతి, పూజ, ధునిపూజ మధ్యాహ్నం హారతి తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం ధూప హారతి బాబాకు శిరాభిషేకం, పల్లకీ సేవ రాత్రి సేజా హారతి వివిధ ఘనంగా జరుపబడునని దేవాలయ కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. అన్ని పూజా కార్యక్రమాలలో భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించి సాయినాథుని కృపకు పాత్రులు కావాలని వారు కోరుకున్నారు.

## శ్రీ సాయి స్కూల్ లో వెజిటబుల్స్ డే



**నారాయణపేట మేజర్‌న్యూస్:** వెజిటబుల్స్ డే సంధర్భంగా నర్సరీ ఎల్ కేజీ యుకే జివిద్యార్థులు కూరగాయ ఆకారాలను చక్కగా ప్రదర్శించి, కూరగాయలు మనకు ఏ విధంగా ఉపయోగ పడుతాయి వాటి వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు ఏ విధంగా లభ్యమవుతాయనే విషయాలను చక్కగా వివరించారు. ఒక్కోవిద్యార్థి ఒక్కో కూరగాయ ఆకారాన్ని చూపుతూ వాటి రంగును వాటి లాభాన్ని చక్కగా కూరగాయల సంత మాదిరిగా ఏర్పాటు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలప్ప మరియు వైస్ ప్రిన్సిపాల్ అమీనా, ఉపాధ్యయులు హరీష్, ఉమ, అనసూయ, లక్ష్మి, మాధవీ, సుమలత, సుమ మరియు శ్రావణి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సిలకు రిజర్వేషన్ కేటాయించాలని వినతి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** స్వాతంత్రం వచ్చినప్పటినుండి నేటి వరకు కంసాన్ పల్లి గ్రామ సర్పంచ్ పదవికి వార్డ్‌లకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదనీ, ఓటర్ జాబితా ప్రకారం ఎస్సీ కాలనీ ఓటర్ల సంఖ్య మొత్తం 350 కి పైచిలుకు ఓట్లు ఉన్నాయనీ రాబోయే పంచాయతీ ఎలక్షన్లో సర్పంచ్ వార్డుల రిజర్వేషన్ ఎస్సీ లకే అవకాశం కల్పించలని కోరుతూ గ్రామ నాయకులు ఏం ఎన్ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ చక్రవర్తి మరియు సభ్యులు పి బాలప్ప, హెచ్ నారాయణ, బాలు మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శనివారం మండల తహసీల్దార్ జయరాములు ఎంపీడీఓ తహసీల్దార్ లకు వినతి పత్రం అందజేశారు

## సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెంచాలి



**కోస్గి మేజర్ న్యూస్:** భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య అన్నారు. శనివారం పట్టణంలోని పాఠశాలలో బోనాల ఉత్సవాలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నేటి తరం విద్యార్థుల్లో సంస్కృతి సంప్రదాయాల తెలియాల్సి అవసరం ఉందని అన్నారు. అనంతరం బోనాలు తయారు చేసి విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు శోభారాణి, హారిక, లావణ్య, గాయత్రి, స్వప్న, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికే పహాడ్ గ్రామానికి చెందిన గున్న మోని నీలమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను మాజీ సర్పంచ్ సత్య శిలా రెడ్డి వనపర్తి ప్రజా భవన్ లో అందజేశారు గ్రామానికి చెందిన నీలమ్మకు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారని ఎమ్మెల్యేకు ఆకుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## అంతర్జాతీయచెస్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు చెస్ పై అవగాహన తరగతులు







**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** జిల్లా డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల కు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ప్రస్తుత కాలంలో మొబైల్స్ ,టీవీ ,ఇంటర్నెట్ వంటి సదుపాయాల ప్రభావం వల్ల విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి సాగు తగ్గిపోయిందని ఉద్దేశంతో కనీసం ఇండోర్ గేమ్స్ పై దృష్టి పెట్టడం వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు ఆలోచన విధానంలో మార్పు వస్తుందని సదుద్దేశంతో స్థానిక ఉన్నత పాఠశాల అన్నింటిలో ఈరోజు విద్యార్థులకు చెస్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం అదేవిధంగా ప్రతి ఆదివారం ప్రతి పాఠశాలలో 30 మంది విద్యార్థులకు పైగా ఉంటే అక్కడే అదే పాఠశాలలో నిర్వాహకులు ఆనంద్ విద్యార్థులకు ఆటను పూర్తిస్థాయిలో నేర్పించడం జరుగుతుంది. మూడు నెలలపాటు నేర్పిన అనంతరం విద్యార్థులకు స్థానికంగా చెస్ట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పీఈటీలు నిర్వాహకులు ఆనంద్ సలహాదారులు వీరుమల్లేష్, పాల్గొనడం జరిగింది

## తల్లిదండ్రుల భాగస్వామ్యం పెరగాలి - మండల విద్యాధికారి మంజులాదేవి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం పెరగాలని జడ్చర్ల మండల విద్యాధికారి మంజులాదేవి అన్నారు. జడ్చర్ల మండల పరిధిలోని నసరుల్లాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భాగస్వామ్యులుగా తల్లిదండ్రులు అనే అంశంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమార్ అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జడ్చర్ల మండల విద్యాధికారి మంజులా దేవి హాజరయ్యారు. ముందుగా తెలుగు , ఇంగ్లీష్, గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తా మన్నారు. సమావేశానికి ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు తప్పకుండా ఖచ్చితంగా హాజరు కావాలని కోరారు. విద్యార్థి సంపూర్ణాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్రతో పాటు తల్లిదండ్రులభాగస్వామ్యం కీలకమని తెలిపారు. విద్యార్థులు చదువుకోడానికి ఇంటి వద్ద ఒక మూలను కేటాయించాలని, ఇంటింటా చదువుల పంట అనే మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. బడిలో నేర్చుకున్న సామర్థ్యాలను మొబైల్ యాప్ ద్వారా విద్యార్థిచే అభ్యాసం చేయించాలని సూచించారు. అదేవిధంగా మనఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల ప్రోగ్రెస్ ను తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల అందరిదని పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిహెచ్ఎస్ గంగాపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనంతప్ప, జెడ్పిహెచ్ఎస్ నసురుల్లాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి, నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటింటా చదువుల పంట యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** విద్యార్థుల కోసం విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఇంటింటా చదువుల పంట యాప్ ను తల్లిదండ్రులు డౌన్లోడ్ చేసుకోవాలని కోడ్గల్ జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు, బాదేపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల జీహెచ్ఎమ్ చంద్రకళ సూచించారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం అనే అంశంపై మండల పరిధిలోని బాదేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని, వారి భాగస్వామ్యం తప్పకుండా ఉండాలని సూచించారు. ఇంట్లో రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేసి పిల్లలకు చదువుకునే వాతావరణం కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి తల్లిదండ్రులు ఇంటింటా చదువుల పంట యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోడుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షాహీనాపర్వీన్, ఉమా, అనసూయ, మల్లికార్జున్, తాహెర్ విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రయ్య ఆంజనేయులు వెంకటాచారి, నాగ శేషయ్య, పాండు, బాదేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి - మండల అధ్యక్షులు వి. ఆంజనేయులు గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్:** తెలకపల్లి ఈనెల 22న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే తెలంగాణ శివాజీ ,బహుజన విప్లవకారుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ తెలకపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావులు హాజరుకానున్నారని కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల గౌడ కులస్తులు బహుజనులు విగ్రహావిష్కరణలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం తెలకపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు గౌడ్, సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి గౌడ్, తిరుపతయ్య గౌడ్, విజయ్ గౌడు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పూర్ణచంద్ర యాదవ్



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మండల నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు పూర్ణచంద్ర యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇన్స్టిలేషన్ అధికారి లయన్ నటరాజు తెలిపారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఏబీకే ఫంక్షన్ హాల్ లో జరిగిన 31వ ఇన్స్టలేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పూర్ణ చంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ గౌడ్, కోశాధికారిగా మహేందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పూర్ణ చంద్ర యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు లయన్స్ క్లబ్ ద్వారా సేవ చేసేందుకు అవకాశం లభించిందని, కంటి, వైద్య పరీక్షలతో పాటు నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు అన్న కిష్టప్ప, వార్ల విజయకుమార్, రాఘవరెడ్డి, కేసం శశిధర్, ప్రకాష్ రెడ్డి, బెజ్జు వెంకట్ రాములు, కొటాల శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆటోలకి ట్రాఫిక్ పోలీసుల నెంబర్

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని ఆటోలకు ట్రాఫిక్ పోలీసులు నంబర్లు తెలిపారు ఈ అవకాశాన్ని పట్టణంలోని ఆటో యజమానులు డ్రైవర్లు వినియోగించుకోవాలని పట్టణ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. అందరూ అటోకి సంబంధించిన ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు తీసుకోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి ఈనెల 21 నుండి 25 తేదీలోపు రావాలన్నారు. ఈ విషయంలో ఏమైన అనుమానం వున్నా 8712659317 కి సంప్రదించగలని కోరారు.

## రుణమాఫీ అయిన రైతులు వ్యవసాయ అధికారులను కలవండి - పిఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకం మొదటి విడత లో భాగంగా కోస్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ఒక లక్ష లోపు రుణాలు మాఫీ అయిన రైతులు స్థానిక సహకార సంఘ కార్యాలయంలో గాని,వ్యవసాయ అధికారులను గాని సంప్రదించాలని పిఏసీఎస్ చైర్మన్ తూము భీంరెడ్డి శనివారం తెలిపారు. కోస్గి సహకార సంఘము లో మొత్తం రైతులు 454 ఉండగా వారిలో కేవలం 203 మందికి మాత్రమే రుణమాఫీ. జరిగిందన్నారు. రుణమాఫీ పొందిన ఆ రైతులు పిఏసిఎస్ సంఘానికి వచ్చి మాఫీ వివరాలు తెలుసుకోవాలని సూచించారు. రైతులు విధిగా తమ యొక్క భూమి పాసు పుస్తకం,ఆధార్ కార్డు, లోన్ అకౌంటు నెంబర్ తీసుకొని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని అన్నారు.

## రేవల్లి గ్రామంలో జామియా మస్జీద్ స్థలం ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం రేవల్లి గ్రామంలో లో ముస్లిం ప్రార్థన కోసమని జామియా మస్జీద్ స్థలం ఏర్పాటు చేయడం కోసం గ్రామస్తుల మనవి మేరకు శనివారం వనపర్తి ఎంఎల్ఏ తుడి మేఘారెడ్డి రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రేవల్లి గ్రామ ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు ఎంఎల్ఏ తుడి మేఘ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇంచార్జ్ సత్యశీలరెడ్డి,రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, రేవల్లి గ్రామ జామియా మాస్జీద్ కమిటీ అధ్యక్షులు షఫీ అహ్మద్, యమ్ డి ఖాదర్ పాషా, యమ్ డి, అజీమ్ పాషా, సలీం, షాబుద్దీన్, మహబూబ్, హబీబ్, తదితరులు, పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీకి చెందిన చెన్నగల శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందిన అంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం కింద పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు. టౌన్ అధ్యక్షుడు శివన్న ఉప అధ్యక్షుడు మంగా దొడ్డి నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాలపిరు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య కేతపల్లి వెంకటయ్య కొంకీరమేష్ శాంతయ్య మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కొంకలికృష్ణయ్య టైలర్ కిషోర్ తెలుగు బాలయ్య శివాలు వెంకటేష్ శ్రీశైలం భాస్కర్ రవి తదితరులున్నారు

## పది జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లా ప్రవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డు 2023- 24 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో 10 జీపీఏ , 9 జిపిఏ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికి ప్రతిభా పురస్కార అవార్డులు అందజేస్తామని ట్రాస్మా అధ్యక్షుడు ప్రభాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నిర్విరామంగా 10 సంవత్సరాల నుంచి అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇస్తున్నట్లు జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు ప్రభాకర్, పట్టణ అధ్యక్షురాలు మాధవి, రాంచందర్ జి, ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాఘవేందర్ గౌడ్, ఖాజా పాషాలు తెలిపారు. ఈ నెల 26 సాయంత్రం 6 గంటల వరకు మహబూబ్నగర్ పట్టణంలోని నవ భారతి విద్యాలయానికి విద్యార్థుల మార్కుల జాబితాను పాఠశాల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ ప్రతి పాఠశాల విద్యార్థి విద్యార్థుల యొక్క జాబితాను పంపాలని వారు తెలియజేశారు.

## డయల్ యువర్ డియం కార్యక్రమంలో వచ్చిన వినతులు

### - త్వరలోనే పరిష్కరిస్తామన్న డిపో మేనేజర్ లక్ష్మి సుధా



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా బస్సు డిపోలో శనివారం జరిగిన డయల్ యువర్ డియం కార్యక్రమంకి వివిధ రకాల వినతులు వచ్చినట్లు డిపో మేనేజర్ లక్ష్మి సుధా తెలియజేశారు. నారాయణపేట నుండి వయా ఊట్కూరు , పులిమామిడి మీదుగా హైదరాబాద్ కు ఎక్స్ ప్రెస్ బస్సు ను నడిపించాలని అడగడంతో ప్రపోజల్ పంపినాము మంజూరైన వెంబడి ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే నారాయణపేట నుండి వయా భూనేడు కోసిగి బస్సు నడిపించాలని అడగడంతో కోటకొండ నుంచి అప్పంపల్లి వరకు రోడ్డుపని నడుస్తున్నది మరియు కోటకొండ గ్రామం వద్ద ఉన్న చెరువు కట్ట దగ్గర బస్సు వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్నది పూర్తయిన వెంబడే బస్సు నడిపిస్తామని చెప్పారు. విట్లాపూర్ గత్ప నైట్ ఔట్ బస్సును వేయాలి అని అడిగినారు ప్రస్తుతము ఈ రూట్ యందు ఉదయము, మధ్యాహ్నము సాయంత్రము బస్ సర్వీస్ నడుస్తున్నది నైట్ అవుట్ ట్రిప్ కొరకు ప్రపోజల్ పంపిస్తాము మంజూర అయిన వెంటనే నడిపిస్తామని చెప్పినారు. కోసిగి నుండి హైదరాబాద్ వెళ్లే ఎక్స్ప్రెస్ బస్సు ను నాచారం గ్రామం వద్ద ఆపాలని చెప్పడంతో రిక్వెస్ట్ స్టాప్ కొరకు ప్రపోజల్స్ పంపిస్తామన్నారు. కోసిగి బస్టాండ్ నుండి మహబూబ్ నగర్ మరియు తాండూర్ వెళ్లే బస్సులు సమయానికి రావడం లేదు వచ్చిన ఒకేసారి నాలుగు బస్సులు లేక ఐదు బస్సులు కలిసి వస్తున్నాయి సమయం ప్రకారము నడపాలని కోరడంతో మహబూబ్ నగర్ డిపో పరిధిలో ఉన్నాయి వారికి నివదిస్తామని చెప్పడం జరిగింది. కోసిగి నుండి వయా ఈర్లపల్లి ముస్రిఫ ద్వారా దౌల్తాబాద్ బస్సు నడపాలన్నారు. ప్రపోజల్ పంపినాము మంజూరైన తర్వాత ప్రారంభిస్తామని నారాయణ పేట డిపోమేనేజర్ తెలియజేశారు

## శతాధిక వృద్ధురాలు మృతి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో శతాధిక వృద్ధురాలు పెరుమాళ్ళ రాములమ్మ (105) మృతి చెందారు. గత కొంతకాలం గా అనారోగ్యానికి గురి అయ్యి శనివారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలు పుట్టిన గ్రామం జటప్రోలు నుండి మెట్టినిల్లు పెద్ద దగడ గ్రామానికి చెందిన కీర్తిశేషులు పెరుమాళ్ళ జంబులయ్య కు ధర్మపత్నిగా కొనసాగారు. మృతురాలురాములమ్మ జటప్రోలు మాసంబాబా సమకాలి కురాలు కావడం విశేషం. వ్యవసాయ కూలీగా కొనసాగుతూ.. అలాగే మోదుగ ఇస్తరాకు సేకరణ కోసం నిత్యం 5 కిలోమీటర్ల మేర కాలినడక నడవడంతో తను ఇంతకాలం ఆరోగ్యంగా కొనసాగారు. కృష్ణా నదిలో నీటి లో మునిగిన పాత జటప్రోలు సంస్థానాదిశుల కాలం నాటి చరిత్రకు సాక్ష్యం గా నిలిచింది. కొంతకాలం క్రితం కాలు విరగడంతో మంచానికి పరిమితం కావడంతో తన ఆరోగ్యం క్షినీ%శీ%చి మృతి చెందడం జరిగింది.

## ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా చిన్నచింతకుంట మండలం లోని కురుమూర్తి గ్రామానికి చెందిన మండల పరిషత్ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కతలప్ప యాదవ్ ను చైర్మన్ గా నిర్మించినందుకు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి చైర్మన్ పదవిని కట్టబెట్టిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు. జి. అనిల్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ధనంజయ్. ఊశన్న గౌడ్ మంగ శ్రీనివాసులు ఖాజ మైనోద్దీన్. ఉన్నారు

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" ద్వారా రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా ఆర్థిక సాయం కార్యకమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సీఎం సలహాదారు (ప్రోటోకాల్ ) హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీపై సహాయక కేంద్రాలు - మండల వ్యవసాయక శాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్



**చారకొండ, మేజర్‌న్యూస్:** లక్ష లోపు రుణమాఫీ కాని రైతుల కోసం మండలంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్ల మండల వ్యవసాయశాఖ అధికారి చిన్నహుసేన్ యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చంద్రాయన్పల్లి, తిమ్మాయిపల్లి, శేరిఅప్పారెడ్డిపల్లి, సిర్సనగండ్లలోని రైతువేదికల్లో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు. రుణమాఫీపై రైతులకు ఎమైనా సందేహాలుంటే ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకం తప్పనిసరిగా తీసుకొచ్చి ఏఈవోల వద్ద నివృత్తి చేసుకోవాలని అన్నారు. రైతులకు ఏఈవోలు అందుబాటులో ఉంటారని మండల వ్యవసాయశాఖ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్ అన్నారు . కార్యక్రమంలో ఏఈవోలు వంశీ, అనూష రైతులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు పల్లె సురేష్



**కృష్ణ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రైతులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వరకు రైతు రుణమాఫీలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం పట్ల కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు పల్లె సురేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సారథ్యంలో మండలంలోని అర్హులైన రైతులకు లక్ష లోపు రుణమాఫీ కావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల హామీలు అమలు పరచడం సిఎం రేవంత్ రెడ్డి ఘనత అని కొనియాడారు. గత ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేయడంలో మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 వరకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను అప్పుల నుంచి విముక్తి కల్పిస్తొందని రైతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## 9వ వార్డులో పారిశుద్ధ్య చర్యలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణం 9వ వార్డ్‌లో మున్సిపల్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్ ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య చర్యలు చేపట్టారు. 3 రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా వార్డు పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని జంగాల గుడిసెల్లో నీరు చేరి ఇబ్బందులు తలెత్తాయని, స్థానికుల సమాచారంతో తక్షణమే స్పందించి సురక్షితంగా ఉండేటట్టు జెసిబి తో మురుగు తొలగించి నీళ్లను మళ్లించే చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు మండలం ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని శనివారం చిన్నంబావి ఎస్సై పబ్బతి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం వల్ల ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉందని, పరిమిత వేగంతో నడపాలని, అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని, పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందిని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.

## శిథిలమైన ఇండ్లను తొలగించుకోండి - మున్సిపల్ కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** శిధిలమైన ఇళ్లను స్వతహాగా తొలగించుకోవాలని, లేని యెడల నోటీసులు జారీ చేసి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నోటీసులు ఇచ్చి కూల్చివేయడం జరుగుతుందని కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి ఇండ్ల యజమానులను హెచ్చరించారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జడ్చర్ల మున్సిపాలిటీ 11వ వార్డులో కౌన్సిలర్ బి.జ్యోతి కృష్ణారెడ్డి, వార్డ్ ఆఫీసర్ భగవాన్ వెంటబెట్టుకొని కావేరమ్మ పేటలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను శనివారం పరిశీలించారు. పాత ఇళ్ల యజమానులను కలిసి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీలైనంత తొందరగా కూల్చి వేయించుకోవాలని సూచించారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** వర్షాలకు మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామానికి సమీపంలో ఉన్న మల్లారెడ్డి పల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారీ వరదలు రావడంతో బీటీ రోడ్డు పూర్తిగా గుంతలు పడి లోతయిన గుంతలు పడి వాహనదారులు వెళ్ళాలంటే భయాంధోళనకు గురి అవుతున్నామని ఆ రోడ్డు మార్గంలో వెల్తున్న వాహనదారులు అంటున్నారు. ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేసేందుకు కృషి చేయాలని ఆ గ్రామాల ప్రజలు వాహనదారులు చెబుతున్నారు

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ ఐ తిరుపతి రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిది లోని అన్ని గ్రామ ప్రజలకు మండల పోలీస్ శాఖ తరపున రేవల్లి పోలీస్ ఎస్ ఐ తిరుపతి రెడ్డి పలు సూచనలు చేశారు. గత రెండు రోజుల నుండి ఎడతెరగని వర్షాలు పడుతున్నాయి. కావున అందరు పలు విషయాలలో జాగ్రత్తగా వ్యవహరించలి. విద్యుత్ స్తంభాల వైర్లు ఊడిపడిన, వేలాడుతూ కనిపించిన వెంటనే కరెంటు వాళ్లకు లేదా పోలీస్ సిబ్బంది కి తెలపాలి అని చెప్పారు.

## ఉపాధ్యాయుని కొరకు 50 వేల విరాళం



**ఉట్కూర్ మేజర్ న్యూస్:** ఉట్కూర్ మండలం కేద్రంలో పెద్ద పోర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరవ ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుంది. మండలము పరిధిలోని పెద్దపోర్ల గ్రామ పాఠశాలలో బోధించడానికి ఓ టీచర్ తక్కువ ఉండటంతో విద్యార్థుల భవిష్యత్తుకు కొరకు మాజీ ఎంపిటిసి పాతపల్లి శివప్ప 40 వేలు.. చాపలి అంజప్ప 10 వేలు పాఠశాలకు విరాళంగా ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అంతకుముందు పాఠశాల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు ను గ్రామస్తులు సన్మానించారు. పాఠశాల అభివృద్ధి కొరకు విరాళాలు అందజేసిన వారికి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## 27 నుండి సార్వత్రిక వర్సిటీ సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, నాలుగవ సెమిస్టర్ మరియు డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆరవ సెమిస్టర్ ప్రయోగ పరీక్షలు ఈనెల 27 నుండి ఎంవీఎస్ కళాశాలలో ప్రారంభించనున్నట్లు ఎం వి ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి ,రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సత్యనారాయణ గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లు, ఐడెంటిటీ కార్డు, ఫీజు చెల్లించిన రసీదులు తప్పక తమ వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన రసీదు తీసుకురానీ ఎడల విద్యార్థులను పరీక్షలకు అనుమతించమని తెలిపారు. పూర్తి సమాచారానికి ఎంవిఎస్ కళాశాల స్టడీ సెంటర్ లేదా 7382929609 నంబర్కు సంప్రదించాలని తెలిపారు.

# పేటలో హైకోర్టు జస్టిస్‌కు లభించిన ఘన స్వాగతం



**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లా కోర్టులో శనివారం ఏర్పాటు చేసిన జూడిషియల్ అధికారుల కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, నారాయణపేట జిల్లాకు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి అయిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవికి నారాయణ పేట జిల్లా ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. శనివారం ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పీఆర్అతిథి గృహానికి చేరుకున్న హైకోర్టు జస్టిస్ జువ్వాడీ శ్రీదేవికి ముందుగా జిల్లా పాలనాధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలకగా, తర్వాత జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య హైకోర్టు జస్టిస్ శ్రీదేవి కి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె నారాయణ పేట జిల్లా కోర్టు సముదాయానికి చేరుకున్నారు. కోర్టు ప్రాంగణంలో హైకోర్టు జస్టిస్ శ్రీదేవికి పోలీసులు గౌరవ వందన్నాని సమర్పించారు. తర్వాత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఆమెకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన న్యాయమూర్తుల సమీక్ష సమావేశాన్ని జస్టిస్ శ్రీదేవి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె న్యాయమూర్తులందరితో మాట్లాడుతూ నెల వారీగా పోలీసుల అధికారులు, సంబంధిత అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహిస్తున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. కోర్టులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, తగినంత సిబ్బంది ఉన్నారా, ఇంకా ఏమైనాసమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అలాగే కక్షిదారులకు సంబంధిత మీడియేషన్ సెంటర్స్ ఉన్నాయా అని అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని అడిగి తెలుసుకున్నారు. సమీక్షలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని అన్ని కోర్టులలో సరిపడా సిబ్బంది లేరని, నారాయణపేట జిల్లా కోర్టులో మీడియేషన్ సెంటరు కూడా లేదని తెలిపారు. ఏదైనా కేసులు ఉన్నచో లోక్ అదాలత్‌లో సంబంధించిన న్యాయవాదులతో కోఆర్డినేషన్ చేస్తామని, ఇటీవల నిర్వహించిన మూడు జాతీయ లోక్ అదాలత్ ద్వారా 70803 కేసులను పరిష్కరించామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ , సీనియర్ సివిల్ జడ్జి జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ పాల్గొన్నారు. సమీక్ష అనంతరం బార్ అసోసియేషన్ ఛాంబర్‌లో జస్టిస్ జువ్వాడీ శ్రీదేవిని బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు

# బోధనలో వినూత్న విధానాలు అవలంభించాలి :జయరాం



**శ్రీరంగపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండల విద్యాధికారి జయారాములు , వనపర్తి జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతి గురించి వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం, పాఠశాల నిధుల గురించి సమీక్షించడం జరిగింది. అనంతరం విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జయరాములు ప్రసంగిస్తూ బోధనలో వినూత్న పద్దతులు, బోధనోపకరణాలను ఉపయోగించడం ద్వారా బోధనలో ఆసక్తిని రేకెత్తించి విద్యాప్రమాణాలను పెంచవచ్చున్నారు. జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ ప్రసంగిస్తూ పిల్లల అభ్యసనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మోహన్ రాజు , వసంతపురం రాజు , చిన్న స్వామి , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , చంద్రశేఖర్ , తస్లీమా బేగం , అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలి - జిల్లా వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ర్యాగింగ్ రహిత సమాజం రూపుదిద్దుకోవాలని జిల్లా వనపర్తి ప్రధాన సివిల్ కోర్టు న్యాయమూర్తి రజని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌లకు పాల్పడితే ఎన్నో అనర్థాలు, దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ పిల్లలను శారీరకంగా,మానసికంగా వేధించడంతో పాటు అనేక ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు. ర్యాగింగ్ రహిత సమాజం కోసం న్యాయవ్యవస్థలో చట్టాలు రూపొదిద్దుకున్నాయని వివరించారు. ర్యాగింగ్ నిరోధం కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్.18001805522 నెంబర్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం కార్యనిర్వాకురాలు కవిత మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని,ఆకతాయి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. సఖి కేంద్రం ద్వారా మహిళా బాధితులకు అందే సేవలను వివరించి అవగాహన కల్పించారు. సమాజంలో పీడనకు బాధలకు గురై మహిళలు సఖి కేంద్రంను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందుకోసం 181 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి, డి కృష్ణయ్య,నరేంద్రబాబు, శ్రీదేవి, కళాశాల ప్రధానాచార్యులు సైదులు, డైరెక్టర్ %ణతీ%. జగదీశ్వర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు , లోక్ అదాలత్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి



**మదనాపురం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి,విద్యార్థినీలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని విద్యార్థుల తల్లితండ్రులు అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ గుప్తాతో కలిసి మధ్యాహ్న భోజన సదుపాయాలను తల్లితండ్రులు పరిశీలించారు. వంటలలో ఉపయోగించే సామగ్రి నాణ్యతగా ఉండే విధంగా పాఠశాల సిబ్బంది పర్యవేక్షణ చేయాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మనివర్ధన్, ముత్త శాంతన్న, నాగన్న, లక్ష్మణ్, కురుమూర్తి, కొండన్న, గౌస్, నాగన్న, అంజమ్మ, శివ, రాము, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం



**పెద్దమందడి, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంతో మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ రైతులకు చెప్పిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, హర్షం వ్యక్తం చేశారు.

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** తెలంగాణ నూతన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా శివసేన రెడ్డిని, ఫిషరీస్ డిపార్ట్మెంట్ చైర్మన్ గా మెట్టు సాయన్న బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు శివసేన రెడ్డిని, మెట్టు సాయన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నవాబ్ పేట మండలం సంబంధించిన చెందిన అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పోమాల లింగం ముదిరాజ్, కొల్లి నర్సింహులు, బంక వెంకటయ్య, అంబదాస్ నాయక్, చిర్ప సత్య నారాయణ, దేవని ఆనంద్, నీలకంత, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎగువ కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. శనివారం సూర్య దినపత్రిక తో మాట్లాడుతూ వర్షాల కారణంగా కరెంట్ స్తంభాలు మరియు ఇళ్ళలో విద్యుత్ వైర్లు , స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టరాదన్నారు. శిథిలావస్థకు చేరిన పాత మట్టి ఇండ్లలో నివాసం ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులు కాపరులు,చెపలు పట్టేవారు కృష్ణ నది వైపు వెళ్ళరాదన్ని తెలిపారు. యువకులు సేల్ఫీలు, విడియోల కోసం నది వైపు వెళ్ళకుడదన్నారు ముఖ్యంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్ని బిజెపి మండల అధ్యక్షుడు తెలిపారు.

## చట్టాలపై బాలలకు అవగాహన కార్యక్రమం



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలం కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ నందు మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈ బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అదికారి నరసింహులు గారు హాజరై బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలనీ తేలిపారు, చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాబావం తో ఉండాలని తేలిపారు. బాలల లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి తెలియజేస్తూ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని,ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుంది, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు మరియు ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారు. కాబట్టి ఎవరైనా ముట్టుకున్నప్పుడు ఏది సురక్షితం ఏది ఆసురక్షితం అనే విషయం తెలుసుకోవాలి. బాలలు ఎవరి నుంచైనా ఇలాంటి వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అయితే ఇలా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీ కి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లు కు లోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు. మరియు మహిళా సాధికారత, బేటి బచావో బేటీ పడవో, ఉమెన్ ఎంపవర్మెంట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీపిఎస్ అవుట్ రిచ్ వర్కర్ ప్రకాష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు,ఉమెన్ హబ్ చిట్టెమ్మ, నాగరాజ్, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, పోలీస్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్చరిక జారీ చేసిన జిల్లా మత్స్యశాఖ అధికారి

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందుకు గాను, వాగులు, చెరువులు, కుంటలు, జలాశయాలు మరియు నదులలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుంది. ఈ సమయంలో చేపల వేటకు వెళ్ళితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంటుంది. కావున మత్స్యకారులెవరూ కూడా ఉధృతంగా ప్రవహించే నీటి వనరులలోకి చేపల వేటకు వెళ్ళకూడదని విజ్ఞప్తి చేశారు.

## అక్షర లక్ష గాయత్రీ యజ్ఞం

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కాటన్ మిల్లు శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో లోకకల్యాణార్థం శ్రీ సిద్దంభట్ల వాసంతి, చంద్రశేఖర్ జ్యోషిలు అక్షర లక్ష గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్నారు. రెండు రోజులుగా జరుగున్న యజ్ఞం ఆదివారం పూర్ణాహ్హుతితో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.50 ఏళ్ల క్రితం శ్రీ గడియారం రామక రామకృష్ణ శర్మ ఇలాంటి యజ్ఞం నిర్వహించారని తెలిపారు వైదిక ధర్మ ప్రతిష్టకై నిర్వహించబడే ఇలాంటి యజ్ఞం చాలా విశేషమని పండితులు తెలిపారు 30 మంది రుత్వికులతో ఈ గాయత్రి మహా యజ్ఞం నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో తోటపల్లి శ్రీకాంత్ శర్మ బుచ్చయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# ఎడతెరిపి లేని వర్షాలు

### - మూడు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు

### - స్తంభించిన జనజీవనం - అప్రమత్తంగా ఉండాలని అధికారులకు హెచ్చరికలు





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలుఅప్రమత్తం గా ఉండాలని, గ్రామాలు,పట్టణాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు ఉండరాదని అధికారులు వెంటనే స్పందించి అలాంటి ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా అధికారులు సూచించారు. రెవిన్యూ మరియు అత్యవసర శాఖల అధికారులు అవసరమైన ముంద స్తూ జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రానున్న నిరంతర వర్షాల కారణంగా జిల్లాలో ప్రాణ మరియు ఆస్తి నష్టాలు జరగకుండా అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో చెరువు కట్టలు తెగిపోకుండ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, తాహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్‌సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాలలో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చూడాలి – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బంధు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. జిల్లా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రెవెన్యూ మరియు అత్యవసర సేవల అధికారులు, సిబ్బంది తగిన ఏర్పాట్లతో చేపట్టవలసిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేశారు.

## సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండండి- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఇప్పుడు ఉన్న డిజిటల్ యుగంలో జరుగుతున్న సైబర్ నేరాల మీద నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ చేయాల్సిన మరియు చేయకూడని పనులను నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎవరికి ఎలాంటి విషయాలు చెప్పకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు, సైబర్ నేరాల పట్ల మోసపోకుండా ఉండాలంటే సూచించిన విధంగా చేయాల్సిన పనులు మరియు చేయకూడని పనులు చేయాల్సి ఉంటుందని అన్నారు. చేయవలసిన పనులు 1. స్ట్రాంగ్ మరియు పొడవైన పాస్వర్డ్ లను ఉపయోగించండి మరియు వాటిని తరుచుగా మార్చండి 2. మీ సోషల్ మీడియా ఖాతాలలో డేటా గోప్యత సెట్టింగ్ ఉపయోగించండి మరియు వాటిని ప్రైవేటుగా ఉంచండి 3. ఉపయోగంలో లేనప్పుడు మీ కంప్యూటర్లు మరియు మొబైల్ ఫోన్లను లాక్ చేయండి 4. మీ ఆన్లైన్ ఖాతాల కోసం రెండు దశల ప్రమాణీకరణ 2%ఖీూ% ఉపయోగించండి 5. మొబైల్ అప్లికేషన్లను ఇన్స్టాల్ చేస్తున్నప్పుడు కాల్స్ ,కాంటాక్ట్ లు ,మెసేజ్ లు ,మీడియా మరియు లొకేషన్ లను యాక్సిస్ అనుమతించే ముందు ఆలోచించండి 6. మీరు వెబ్సైట్లను బ్రౌజ్ చేయడానికి ముందు %ఖ=ా% లో %ప్ట్రజూం% కోసం తనిఖీ చేయండి చేయకూడని పనులు 1. అపరిచితులు పంపిన లింకులు లేదా వెబ్సైట్లలో పాప్ యాప్స్ ను క్లిక్ చేయవద్దు 2. అపరిచితులకు సి వి వి తో సహా వ్యక్తిగత సమాచారం ఓటిపి క్రెడిట్ డెబిట్ కార్డ్ సమాచారాన్ని చెప్పవద్దు 3. తప్పుడు సూచనలు చేస్తూ మెయిల్స్ లో పోర్న్ సైట్లు వీక్షించమని మీకు వచ్చే సందేశాలను నమ్మవద్దు 4. మీ స్నేహితులు బంధువులు లేదా పై అధికారుల యొక్క వాట్సప్ డీపీ లతో డబ్బును అడిగినట్లయితే నమ్మకండి 5. నమ్మదగని మూలం నుండి వచ్చిన మెయిల్స్ లేదా అటాచ్మెంట్స్ ను ఓపెన్ చేయవద్దు 6. మీ కంప్యూటర్ లేదా మొబైల్ లో అసురక్షిత అన్ వెరిఫైడ్ ప్రోగ్రాం లను ఇన్స్టాల్ చేయవద్దు 7. ఎనీ డెస్క్ లేదా టీం యువర్ వంటి రిమోట్ అప్లికేషన్లను డౌన్లోడ్ చేయకండి 8. ఓపెన్ పబ్లిక్ వైఫై నెట్వర్క్ లను ఉపయోగించవద్దు 9. పబ్లిక్ ప్రదేశాలలో యుఎస్బి పోర్టులతో చార్జింగ్ పెట్టకండి 10. పార్ట్ టైం జాబులు లేదా వర్క్ ఫ్రం హెూం అని వచ్చే కాల్స్ లేదా సందేశాలను నమ్మకండి మరియు రెస్పాండ్ అవ్వకండి 11. స్టాక్ లు ఐపీఓస్ లో పెట్టుబడి పెట్టేముందు నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫారం ల పట్ల జాగ్రత్త వహించండి పైన పంపిన సమాచారం మేరకు మీరు వ్యవహరిస్తే మీ జీవితంలో ఎలాంటి సైబర్ నేరాల పట్ల బారిన పడకుండా ఉంటారని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు దిశా నిర్దేశం చేశారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ : ఆర్ఐ యాదయ్య



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో శనివారం తెల్లవారు జామున గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు కూలింది డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ ఆ గ్రామానికి వెళ్లి ఇల్లును పరిశీలించారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మట్టి మిద్దెలు, పూరీ గుడిసెలలో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలు అనగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో,కమ్యూనిటీ భవనాల్లో,రైతు వేదికలో ఉండే విధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్. ఆర్ఐ యాదయ్య. ఆదేశించారు. అలాగే రైతులు వ్యవసాయ బోర్ మోటారు వద్దకు వెళ్ళేటప్పుడు విద్యుత్ వైర్లు ఉంటాయి కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను కరెంట్ స్తంభాల దగ్గరకు,చెక్ డ్యాం వైపు గానీ, చెరువుల దగ్గరికి గానీ వెళ్లకుండా చూడాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వలన మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువ ఉంచకుండా చూడాలని నీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపించి అనారోగ్యానికి గురవుతారని తహసిల్దార్ .ఆర్ ఐ. తెలిపారు.

## గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంకాలం ఎమ్మెల్యే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో సైతం గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. రిజర్వాయర్ నిర్మాణం పనులను ఎలాంటి ఆటంకం లేకుండా వేగవంతంగా చేపట్టాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ మధుసూదన్ రావు, ఏఈలు వెంకటేష్, భరత్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### - పంద్రాగస్టులోగా కోర్టు ప్రారంభించాలని వినతి




**మక్తల్ మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా కోర్టును మంజూరు చేసినందుకు హైకోర్టు జడ్జి జస్టిస్ జువ్వాడి శ్రీదేవికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో కార్యక్రమంకు హాజరైన హైకోర్టు జడ్జిని ఎమ్మెల్యేతోపాటు స్థానిక నేతలు, న్యాయవాదులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ పట్టణంలో బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోర్టును ప్రారంభించుకునేందుకు ఏర్పాట్లు చేశామని, వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలని కోరారు. రాబోయే పంద్రాగస్టు సందర్భంగా నూతన కోర్టులో జెండా ఎగరాలన్నదే తమ అభిమతమని చెప్పారు. ఈ సందర్భంగా సాధ్యమైనంత త్వరగా కోర్టు ప్రారంభమయ్యేలా చూస్తామని జడ్జి హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, గణేశ్ కుమార్, కావలి తాయప్ప, చెన్నయ్య సాగర్, విఘ్నేశ్వర్ రెడ్డి, కావలి రాజేందర్,చందాపూర్ వెంకట్రాములు,ఓబ్లేశ్, కల్లూరి గోవర్ధన్, లాయర్లు దత్తాత్రేయ,ఆడెం శ్రీనివాస్,సూర్య ప్రకాష్, హేమ సుందర్,సురేందర్,రామ్మోహన్, రంకుల ఆనంద్, నరేందర్ సాగర్, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబుల అడ్డాగ ప్రభుత్వ స్కూలు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** దేవాలయం లాంటి పాఠశాలలో శుక్రవారం రాత్రి వేళ మందుబాబులు మద్యం సేవించి బాటిల్ ను పగలగొట్టి పాఠశాలను తాగబోతుల అడ్డాగా మార్చారు. కొందరు మందుబాబులు నిర్లక్ష్యంతో సరస్వతి నిలయం కాస్త నిషాలయంగా మారింది. మందు బాబులదే ఇష్టరాజ్యంగా మారింది. మండల పరిధిలోని తనగల గ్రామంలో విద్యార్థులు చదువుకునే జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మందుబాబులు ఇలా తప్ప తాగి సీసాలు పగలగొట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. మండలంలోని ఆయా గ్రామాలలో మందుబాబులు బహిరంగంగా పంట పొలాలలో గుడి బడి తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవిస్తూ వీరంగం సృష్టిస్తున్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని తనగల గ్రామంలో శుక్రవారం రాత్రి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో నందు బాబులు తాగి పగలగొట్టిన దృశ్యం శనివారం దర్శనమిచ్చాయి. మందుబాబుల ఆగడాలు స్థానికులు పరిసర పంట పొలాలలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగిన మద్యం సీసాలను పగలగొట్టి జనాలను విద్యార్థులను సంచారించే ప్రదేశాల్లో పంట పొలాలలో వేయడం వల్ల అన్నం పెట్టే రైతన్నలు పనిలో నిమిత్తం పాదరక్షలు లేకుండా పనులు నిర్వహించేటప్పుడు గాజు పెంకులు గుచ్చుకోవడం వల్ల గాయాల పాలవుతున్నారు. సమాజంలో బాధ్యత కలిగిన వ్యక్తులు ఎవరైనా మందు బాబులకు బహిరంగ ప్రదేశాలలో తాగడం మందు సీసాలు పగలగొట్టి జన సంచార ప్రదేశంలో పంట పొలాలలో వేయడం మంచిది కాదని చెబితే వారిపై మద్యం మత్తులో దౌర్జన్యానికి దిగుతున్న సంఘటనలు మరెన్నో ఉన్నాయి. సంబంధిత అధికారులు పోలీసులు స్పందించి మందుబాబుల ఆగడాలను అరికట్టడానికి గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 23న ఔషధ మొక్కల పై జాతీయ వర్క్ షాప్

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో వృక్షశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో లైబ్రరీ ఆడిటోరియం లో ఒక్కరోజు ఔషధ మొక్కలపై జాతీయ వర్క్ షాప్ నిర్వహిస్తామని రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి శనివారం బ్రోచర్ ని ఆవిష్కరించారు. డా : మధుసూదన్ మాట్లాడుతూ, ఈ సదస్సుకు ముఖ్య వక్తగా ప్రొఫెసర్ కే శైలజ ఉస్మానియా వారు హాజరవుతారని అన్నారు. అంతరించిపోతున్న ఔషధ మొక్కలను సంరక్షించి భవిష్యత్తు తరాలకు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ డా చంద్రకిరణ్, కన్వీనర్ డా పుష్పలత, అధ్యాపకులు డా బృందాదేవి, డా శివ కుమార్ సింగ్, డా రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతి కోసం పాటుపడిందని, రైతు రుణమాఫీ అమలు చేసి అన్నదాతలకు అప్పుల బాధలు తీర్చిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 8 మందికి షాది ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరి కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి , పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా గణపురం కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, రమేష్ గౌడ్, పెద్దమ్మ గుడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టైలర్ రవి, నాయకులు ,తిరుపతిరెడ్డి, గట్టు యాదవ్, డి శ్రీనివాసులు, సుదర్శన్ రెడ్డి, బాలు, వెంకటయ్య, వివేక్, బాబు రెడ్డి, సింగల్ డో డైరెక్టర్ నరేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి పట్టణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను శనివారం నారాయణ పేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో టీయుఎఫ్ఐడిసి నిధులతో పలు నిర్మాణ పనులను చేపడుతున్నారు. పట్టణములోని బీసీ కాలనిలో రూ. 50 లక్షలతో బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అలాగే రూ. 180 లక్షలతో కోస్గి మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టే స్థలాలను కూడా కలెక్టర్ పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా గుండ్లపల్లి గ్రామం నుండి జిన్నారం గ్రామం వరకు రూ. 2 కోట్లతో నిర్మించాల్సిన బీటీ రోడ్ పనులను రద్దు చేసి, ఆ నిధులతో ఇతర అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో మెగా కార్డియాక్ క్యాంపు ప్రారంభించిన డాక్టర్ చిక్కుడు అనురాధ, డా.చిక్కుడు వంశీకృష్ణ ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో కేర్ హాస్పిటల్ వారి సారధ్యంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి డాక్టర్ చిక్కుడు అనురాధ సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా కార్డియాక్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనురాధ మాట్లాడుతూ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ యొక్క మెగా కార్డియా క్యాంపును కేర్ హాస్పిటల్ వారి సారాధ్యంలో ఏర్పాటు చేయడమైనదని ఎవరికైనా గుండె ఎముకలు న్యూరో సంబంధిత అటువంటి వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ క్యాంపును ఉన్నటువంటి డాక్టర్లచే చూపించుకొని అత్యవసరమైన చికిత్సలు ఉంటే కూడా కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డా.ప్రభు, డా. మహేష్, కేర్ హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది సాహితీ పారామెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు కోర్టు కార్యాలయాన్ని ప్రారంభించిన హైకోర్టు జడ్జి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కే.యల్.ఐ. గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన అదనపు సీనియర్ సివిల్ జడ్జి-కమ్- అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్టు కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి, గద్వాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే. కూషా, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి జువ్వాడి శ్రీదేవికి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అక్షయ గ్రాండ్ హోటల్ వద్ద వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ గంట కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పూజిత, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కండ్లపురం కవిత, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘు రామిరెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757